www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -4 శుక్రవారం 4 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# విధ్వంసం ఆపండి



## గచ్చిబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

### చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్ చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు

### ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం

**న్యూఢిల్లీ,,ఏప్రిల్ 3(ప్రజావినికిడి:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. మిగతాది 2లో...

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

### సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

### సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్

### బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 3(ప్రజావినికిడి:** :సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.మిగతాది 2లో...

# ఆ భూములెవరూ కొనొద్దు

### ఆ భూములు కొనుగోలు చేస్తే నష్టపోతారని హెచ్చరిక

### తాము అధికారంలోకి వచ్చాక వెనక్కి తీసుకుంటామని వెల్లడి

### రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని మండిపాటు




**ఏప్రిల్ 3(ప్రజావినికిడి:** కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి నెలకొన్న వివాదంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ భూములను ఎవరూ కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. ఎవరైనా కొనుగోలు చేస్తే నష్టపోతారని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కేజీఎఫ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. కేజీఎఫ్ భూములు 400 ఎకరాలను గ్రీన్ జోన్ గా ప్రకటించి, ఎకో పార్క్ గా తీర్చిదిద్ది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ)కి కానుకగా ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిపారు.మిగతాది 2లో...

# తీర్పు రిజర్వ్

### పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

### ముగిసిన ఇరుపక్షాల వాదనలు

### తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 3(ప్రజావినికిడి:** తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. మిగతాది 2లో...




## గచ్చిబౌలి భూములపై కమిటీ

### భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొంగులేటితో ఏర్పాటు హెచ్‌సియు, విద్యార్థులు, ప్రజాసంఘాలతో చర్చలు జరపనున్న కమిటీ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## ట్రంప్ సుంకాలపై కేంద్రం

# స్పందించాలి

### : రాహుల్ గాంధీ



### అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్న రాహుల్ గాంధీ

### ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్

### రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన అనురాగ్ ఠాకూర్

**ఏప్రిల్ 3(ప్రజావినికిడి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ ఉత్పత్తులపై విధిస్తున్న సుంకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ, అమెరికా సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోబోతుందో స్పష్టం చేయాలన ఆయన కోరారు.

మిగతాది 2లో...

## కేసీఆర్ పై 14 ఏళ్ల నాటి కేసు.. కొట్టివేసిన హైకోర్టు

### కేసీఆర్ పై 2011లో రైల్ రోకో కేసు

### తెలంగాణ హైకోర్టులో ఊరట

### కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించిన ఉన్నత న్యాయస్థానం




# వర్ష బీభత్సము

### ఉరుములు,మెరుపులతో భారీ వాన

### పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి

### హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం

### ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు

### అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్

### నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం







# విధ్వంసం ఆపండి

(మొదటి పేజి తరువాయి)
ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై


హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

# తీర్పు రిజర్వ్

(మొదటి పేజి తరువాయి)
అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు. ఈ క్రమంలో మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరపున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.

# సుప్రీం ఆదేశాలను పాటిస్తాం

## స్పష్టం చేసిన మంత్రులు

హైదరాబాద్ **ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
సుప్రీంత ఆదేశాల మేరకు నడుచుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూములపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ-, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సంయుక్త ప్రకటన చేశారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని వెల్లడించారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని.. న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ సైబరాబాద్ కమిషనర్లను మంత్రులు ఆదేశించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థిలోకం నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ఐఈ÷ఖ భూముల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐ-ష.. కంచ గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే పనులన్నీ ఆపేయాలని.. హైకోర్ట్ రిజిస్టర్ ఇచ్చిన నివేదికలో చాలా కీలక అంశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రభుత్వం నెల రోజుల్లో నిపుణుల కమిటీ- వెయ్యాలని ఆదేశించింది. 6 నెల్లలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించింది. ఫారెస్ట్ ను నాశనం చేసే కార్యక్రమం జరుగుతోంది. చెట్లు-.. నెమళ్ళు.. పక్షులు.. వన్య ప్రాణులు ఉన్నాయి. వంద ఎకరాలను ఎలా కొట్టేశారు. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా సీఎస్ బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మంత్రులు స్పందించారు. సుప్రీం ఆదేశాలు పాటిస్తామని అన్నారు.

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

**(మొదటి పేజి తరువాయి)**ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

# వర్ష బీభత్సము

## రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

హైదరాబాద్,**ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి.



స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్‌ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి
వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ ఐఆర్టీ టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రెటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లపై వరద ప్రభావం వల్ల ట్రాఫిక్ ఏర్పడిందని అరగంటలోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా రఫూశి జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నారు. పోలీస్, జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# గచ్చిబౌలి భూములపై కమిటీ

హైదరాబాద్ **ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై మంత్రుల కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు సిఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా ప్రకటించారు. హెచ్‌సియూ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ, జేఏసి సివిల్ సొసైటీ గ్రూప్, విద్యార్థులు, ప్రజా సంఘాలతో ఈ మంత్రుల కమిటీ సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరిస్తుందని సిఎం రేవంత్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ట్రంప్ సుంకాలపై కేంద్రం స్పందించాలి

(మొదటి పేజి తరువాయి)
ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భారత్-చైనా సరిహద్దు వివాదాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చైనా మన దేశానికి చెందిన 4 వేల కిలోమీటర్లకు పైగా భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసిందని ఆయన అన్నారు. ఆక్రమిత భూభాగాన్ని త్వరగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం అక్కడి రాయబారి ద్వారా వెలుగులోకి వచ్చిందని తెలిపారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ప్రతిస్పందించారు. ఏ ప్రభుత్వ హయాంలో చైనా ఈ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుందో అందరికీ తెలుసని అన్నారు. డోక్లాం ఘటన జరుగుతున్న సమయంలో బీజింగ్ అధికారులతో కలిసి ఎవరు సూప్ తాగారో కూడా తెలుసని ఠాకూర్ విమర్శించారు. ఇలాంటి అంశాలను రాజకీయం చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని, గతంలో జరిగిన తప్పిదాలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలని నిలదీశారు.

# కేసీఆర్ పై 14 ఏళ్ల నాటి కేసు... కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

## కేసీఆర్ పై 2011లో రైల్ రోకో కేసు తెలంగాణ హైకోర్టులో ఊరట

## కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించిన ఉన్నత న్యాయస్థానం

హైదరాబాద్ **ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు తెలంగాణ హైకోర్టు ఊరటనిచ్చింది. ఉద్యమ సమయంలో ఆయనపై నమోదైన రైల్ రోకో కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది.
2011 అక్టోబర్ 15న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా సికింద్రాబాద్‌లో రైల్ రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేసి పలువురిని అరెస్టు చేశారు. ఈ కేసు ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉండగా, కేసీఆర్ పిలుపు మేరకు రైల్ రోకో చేపట్టారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. అయితే, రైల్ రోకో జరిగిన సమయంలో కేసీఆర్ అక్కడ లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం, కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.



# ఆ భూములెవరూ కొనొద్దు

కేజీఎఫ్ భూములు హైదరాబాద్ ప్రజలకు చెందినవని, ఈ భూములను అమ్మే ఆలోచనను మానుకోవాలని ప్రభుత్వానికి కేటీఆర్ హితవు పలికారు. ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గే దాకా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రజల భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ పోరాడుతుందని తెలిపారు. ఈ మేరకు గురువారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ లాగా ప్రవర్తిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓవైపు యూనివర్సిటీ విద్యార్థులు, మరోవైపు పర్యావరణ ప్రేమికులు, ప్రతిపక్షాలు కేజీఎఫ్ భూముల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్నా రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ విధానం స్పష్టంగా వెల్లడించామని, కాంగ్రెస్ పార్టీ విధానం ఏమిటనేది స్పష్టం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.
మంత్రులు తెలిసీతెలియకుండా మాట్లాడుతున్నారు..కేజీఎఫ్ భూములు నిజంగా ప్రభుత్వానికి చెందినవే అయితే దొడ్డిదారిన ఎందుకు వెళుతున్నారంటూ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. అర్ధరాత్రులు చెట్లను నరికివేస్తున్నారని ఆరోపించారు. మంత్రులు తెలిసీతెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడిందని, కోర్టులు చెప్పినా ప్రభుత్వం వినిపించుకోవడంలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో చెట్లను పెంచి రాష్ట్రంలో హరిత విప్లవానికి తెరలేపామని, కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతోందని విమర్శించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 4 ఏప్రిల్ 2025

# చత్రపతి శివాజీ అందరికీ ఆదర్శం.



లక్షెట్టిపేట మార్చి 3( ప్రజా వినికిడి )
అందరికీ ఆదర్శం చత్రపతి శివాజీ మహారాజ్ అని బిజెపి నాయకులు అన్నారు ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పునస్కరించుకొని గురువారం మధ్యాహ్నం లక్షట్టిపేట పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి వారు పూలమాలవేసి నివాళులు అర్పించారు హిందూ రాజ్య స్థాపనకు నడుంబిగించిన యోధుడు శివాజీ మహారాజ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రఘునాథ్ బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# యువతకు దొడ్డికొమురయ్య ఆదర్శం కావాలి..

**పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య..**

**ఎం డి పైమీద..**




ప్రజావినికిడి,(నాగోల్):దభారత జాతీయ మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లా బండ్లగూడ,నవ చైతన్య ఆఫీసులో, జిల్లా మహిళా సమైక్య,ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు వి,నీలమ్మ జిల్లా అధ్యక్షురాలు అరుణ,ప్రధాన కార్యదర్శి పై మీద లు దొడ్డి,కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి జయంతి సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరుడు ఆయనకు నివాళి అర్పించడం ఆయన ఆశయాలను కొనసాగించాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్కింగ్ మంజు, కమల,యాదమ్మ నవనీత దేవమ్మ మంగ సుమలత విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పీ ఎస్ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన భాస్కర్ కు సన్మానం




**మంచిర్యాల ఏప్రిల్ 3 (ప్రజా వినికిడి )** జన్నారం: జన్నారం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొత్తూరు భాస్కర్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఎం ఆర్ పీ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎం ఆర్ పీ ఎస్ మండల నాయ కులు మాట్లాడుతూ భాస్కర్ మును ముందు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షి%శీ%చారు.తన మీద అభిమాన%శీ% తో సన్మానించిన ఎం ఆర్ పీ ఎస్ నాయకులందరికీ ఈ సందర్బంగా భాస్కర్ కృతజ్ఞతలు తెలుపా రు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి జంగం రవి, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు దుమల్ల రమేష్,మామిడిపల్లి ఇందయ్య, కోశాధికారి బచ్చల కృష్ణ, మంద చిన్నయ్య, ప్రవీణ్, శివ, శంకర్, రాయలింగు,సుధాకర్ రాయనర్సు,తదితరులు పాల్గొన్నారు

# 'బండెనక బండి కట్టి' పాటను ఆవిష్కరించిన కెసిఆర్




హైదరాబాద్ **ఏప్రిల్ 3ప్రజావినికిడి:** మర్కుక్ మండలం, ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో వరంగల్‌లో ఈనెల 27 నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఉమ్మడి కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కెసిఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మానకొండూరు మాజీ ఎంఎల్ఎ రసమయి బాలకిషన్ రచించి, గానం చేసిన 'బండెనక బండి కట్టి %-% గులాబీల జెండ పట్టి' బిఆర్ఎస్ రజతోత్సవ పాటను ఆయన ఆవిష్కరించారు. నాటి నుంచి నేటివరకు పార్టీ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత రసమయికి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఎంఎల్ఎలు, మాజీ మంత్రులు, మాజీ ఎంఎల్ఎలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.




# సన్న బియ్యం పంపిణీ

**మందమర్రి ఏప్రిల్ 03( ప్రజా వినికిడి ):** మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో రేషన్ దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ చేతుల మీదుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్, మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య, ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దాల రాజయ్య, దుర్గం సుధాకర్, సంపత్ రావు, అత్తిపోశయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఈద్ మిలన్




ప్రజావినికిడి, (నాంపల్లి) : ఈద్ మిలన్ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ముస్లిం ఉద్యోగులు, అధికారులు కలసి పాల్గొని జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ అల్మాస్ జానయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ సీహెచ్ విద్యాసాగర్, తెలంగాణ నాన్ గజిట్టెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం ఎస్ ముజీబ్ హుస్సేన్, యూనివర్సిటీ, అగ్రికల్చర్ కాలేజీ అసోసియేట్ డీన్ డాక్టర్ గోవర్ధన్, ప్రొఫెసర్ అహ్మద్ హుస్సేన్, డాక్టర్ లతీఫ్ పాషా,డాక్టర్ అలీబాబా, జాయింట్ రిజిస్ట్రార్ శివాజీ, యూనివర్సిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.వీరితో పాటు నాయకులు అమృత రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,మోహిత్, జహంగీర్,మహేష్, పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి ఇవ్వకపోతే

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

## :ఎంఎల్ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి



హైదరాబాద్ **ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
తనకు ఒకవేళ మంత్రి పదవి ఇవ్వకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తన స్థానంలో మరో సామాజికవర్గానికి చెందిన వారిని నిలబెట్టి గెలిపిస్తానన్నారు. ఇప్పటికే మంత్రివర్గంలో తనకు స్థానం కల్పించాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్‌ను కలిసి కోరినట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వెల్లడించారు. తనకు కేబినెట్‌లో చోటు ఇవ్వాలని వారికి గతంలో లేఖ కూడా రాసినట్లు ఆయన గుర్తు చేశారు. తనకు మంత్రి పదవి కేటాయించడం ద్వారా రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి దక్కినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు.
ఉమ్మడి పది జిల్లాలకు చెందిన నేతలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆరు జిల్లాలకు చెందిన నేతలకే మంత్రి వర్గంలో చోటు కల్పించారని, అయితే మంత్రివర్గంలో తనకు చోటు దక్కక పోయినా రంగారెడ్డి జిల్లాలో ఏదో ఒక సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రిపదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకోసం అవసరమైతే తాను రాజీనామా చేస్తానని నా స్థానంలో ఏ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తారో చెబితే వారినే ఎమ్మెల్యేగా గెలిపిస్తానని మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రకటిం చారు. అలాగే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు మంత్రి పదవి ఇవ్వాలని ఇప్పటికే పార్టీలో సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి గుర్తు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలంటే ఇక్కడ ఎవరో ఒకరు మంత్రిగా ఉండాలని ఎమ్మెల్యే రంగారెడ్డి పేర్కొన్నారు.

# చికెన్@260

- వారం క్రితం రూ.180
- వీడిన వైరస్ భయాలు
- మార్కెట్లో చికెన్ కొరతలి
- క్రమేపి పెరుగుతున్న ధరలు
- రూ.300 చేరే అవకాశం

హైదరాబాద్ **ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
బ్రైలర్ కోడి ధర కొండెక్కుతోంది. వారం క్రితం వరకు రూ.180 ఉన్న ధర ప్రస్తుతం రూ.260 కి చేరింది. బర్డ్ ఫ్లూ వైరస్ భయంతో ఇన్నాళ్లుగా చికెన్ జోలికి వెళ్ళని ప్రజలు క్రమంగా వైరస్ భయాలు తొలగిపోవడంతో చికెన్ విరివిగా ఉపయోగిస్తున్నారు. దీనికి తోడు వేసవికాలం కావడంతో ప్రస్తుతం మార్కెట్లో చికెన్ కొరత నెలకొంది. వేసవికాలంలో కోళ్ల లభ్యత తక్కువగా ఉండడంతో ప్రస్తుతం రూ.260 నడుస్తున్న చికెన్ ధర క్రమేపీ రూ.300 వరకు ఎగబాకే అవకాశం వుంది. ఇన్నాళ్లు వైరస్ భయంతో చికెన్ తినాలంటే వెనకడుగు వేసిన ప్రజలు ఇప్పుడు ధరల భయంతో వెనుకడుగు వేయాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

**వారం క్రితం రూ.180**

ఉగాది పండుగ ముందు వరకు చికెన్ ధరలు రూ.160 నుంచి రూ.180 మధ్యలో కొనసాగాయి. ఉగాది పర్వదినం మొదలుకొని చికెన్ రేట్లు అమాంతంగా పెరిగాయి. రూ.240 పెరిగి ప్రస్తుతం రూ.260 వద్ద స్థిరపడింది. గతంలో వైరస్ భయంతో చికెన్ కొనాలంటేనే జనాలు వెనకడుగు వేశారు. చాలామంది కోడిగుడ్ల సైతం కొనుగోలు చేయలేదు. దీంతో ధరలు భారీగా పతనమయ్యాయి.

**వీడిన వైరస్ భయాలు**

ఆంధ్రప్రదేశ్ లో బర్డ్ ఫ్లూ వైరస్ తీవ్రంగా ఉండడంతో మన రాష్ట్రంలో సైతం వైరస్ ప్రవేశించిందని సామాజిక మాధ్యమాల్లో తీవ్రంగా ప్రచారం జరిగింది. దీంతో ప్రజలు చాలా రోజుల వరకు చికెన్ జోలికి వెళ్లలేదు. కానీ రోజులు గడుస్తున్న మన దగ్గర వైరస్ ప్రభావం లేకపోవడంతో క్రమంగా వైరస్ భయాలు వీడిపోయాయి. దీంతో ప్రజలు చికెన్ తినడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.



**రూ.300 చేరే అవకాశం**

%వైరస్ భయంతో పౌల్ట్రీ రైతులు కోళ్లను పెంచలేదు. దీనికి తోడు ప్రస్తుత వేసవిలో ఎండ వేడిమికి కోళ్లు అధికంగా మృత్యువాత పడతాయి. దీంతో మార్కెట్లో చికెన్ కొరత తీవ్రమైంది. ప్రస్తుతం రూ.260 దగ్గర కొనసాగుతున్న చికెన్ ధర రానురాను రూ.300 వరకు చేరే అవకాశాలు ఉన్నాయి. వైరస్ భయంతో చికెన్ తినాలంటే వెనకడుగు వేసిన ప్రజలు, ప్రస్తుతం రేట్ల భయంతో వెనకడుగు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చికెన్ సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతుందంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు.

# ప్రజలకు ధైర్యం ఇచ్చేలా వరంగల్ సభ - బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు

**గజ్వేల్:** ప్రజలకు ధైర్యం ఇచ్చేలా వరంగల్ సభ ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. వరంగల్‌లో ఈనెల 27 నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమాల నేపథ్యంలో పార్టీ అధినేత కెసిఆర్ సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండలం, ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పార్టీ ముఖ్య నాయకులతో గురువారం సమావేశమయ్యారు. పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణ అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై పార్టీ అధినేత ఆ రెండు జిల్లాల ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కెసిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ వింతైన పాలన సాగిస్తోందని దుయ్యబట్టారు. మార్పు కోరుకుంటూ ఆ పార్టీని అధికారంలోకి తెచ్చినా రైతుల కళ్ళలో కన్నీళ్లే మిగిలాయని విమర్శించారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలోనైనా తాను ఊహించలేదని అన్నారు.



ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ ఎంపిలు బోయినపల్లి వినోద్ కుమార్, జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎంఎల్‌సి ఎల్.రమణ, ఎంఎల్ఎలు డా.కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు (కరీంనగర్ ), తోట ఆగయ్య (సిరిసిల్ల), జోగు రామన్న (ఆదిలాబాద్), బాల్క సుమన్ (మంచిర్యాల), మాజీ ఎంఎల్ఎలు వొడితెల సతీష్ కుమార్, రసమయి బాలకిషన్, సుంకే రవి శంకర్, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, పుట్టా మధు, కల్వకుంట్ల విద్యాసాగర రావు, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు, పార్టీ జిల్లాల నాయకులు దావా వసంత, చల్మెడ లక్ష్మీనరసింహారావు, జాన్సన్ నాయక్, రామకృష్ణారెడ్డి, రమాదేవి, కిరణ్ కొమ్మెర, విలాస్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# యువతకు దొడ్డి కొమరయ్య ఆదర్శం కావాలి..

**పోరాటయోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య.. -మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు..**

**కడ్తాలలో మాజీ మంత్రి హరీష్ రావుతో కొమరయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి..**

**ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..**

**ప్రజావినికిడి,(కడ్తాల):**
రంగారెడ్డి జిల్లా కడ్తాల మండల కేంద్రంలో మాజీ మంత్రులు హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దొరలు,భూస్వాములు రైతులపై చేస్తున్న దౌర్జన్యానికి ఎదురునిలిచి,భూమి,



భుక్తి,విముక్తి కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. కొమురయ్య జయంతిని గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. నేటి యువత కొమురయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని అన్యాయంపై పోరాడాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య తెలంగాణలో దొరలు, భూస్వాముల దౌర్జన్యానికి ఎదురునిలిచి ప్రాణాలను ఆర్పించారన్నారు. తెలంగాణ సమాజంలో అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం మహనీయుల స్ఫూర్తితోనే వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఉప్పల వెంకటేష్ మాజీ జెడ్పిటిసి దశరథ్ ఎంపీపీలు తదితరులు నివాళులు అర్పించారు.

# దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలి.

**రవీంద్రభారతిలో దొడ్డి కొమరయ్య 98వ జయంతి సభ..**

**హాజరైన దొడ్డి కొమురయ్య జయంతి ఉత్స కమిటీ సభ్యులు, షఫర్డ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మె సత్యనారాయణ..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
నేటి తరం యువత దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని అందించుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని షఫర్డ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డి కొమురయ్య ఉత్సవా కమిటీ సభ్యులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. దొడ్డి కొమురయ్య 98వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టింది. రవీంద్ర భారతిలో జరిగిన ఈ ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కురుమ బాంధవులు ఆనాటి నుండి అణిచివేతకు గురవుతున్నారని అన్నారు. కొమురయ్య జయంతి ఉత్సవాలను రాష్ట్ర



ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కొమురయ్య త్యాగాలను గుర్తించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయన జ్ఞాపకాలు నెమరు వేసు కొనేందుకు ఐదు ఎకరాల స్థలం ఐదు కోట్లు ఇవ్వడం గత ప్రభుత్వానికి కూడా అయన కృతజ్ఞతలు తెలిపారు. కొమురయ్య వారసులుగా రాష్ట్రానికి నాయకత్వం వహించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. కొమురయ్య చరిత్ర ను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని వెంటనే అందుకు తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కంచె ఐలయ్య,దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటీ రాష్ట్ర చైర్మన్ అరుణ్ కుమార్ కురుమ,ఉత్సవ కమిటీ సభ్యులు,రాష్ట్ర కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..

**బీజేవైఎం షాద్ నగర్ అసెంబ్లీ కన్వీనర్ పుట్నాల సాయి కుమార్...**

**బీజేవైఎం నాయకులు పుట్నాల సాయి కుమార్ ని ముందస్తు అరెస్ట్ చేసిన షాద్ నగర్ పోలీసులు...**


ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు భూ వేలం ను వ్యతిరేకించిన షాద్ నగర్ అసెంబ్లీ యువమోర్చ కన్వీనర్ పుట్నాల సాయి కుమార్ నిగురువారం రోజు పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పుట్నాల సాయి కుమార్ మాట్లాడుతూ,విద్యార్థుల భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టేందుకు ప్రభుత్వం బుల్డోజర్లతో అడవిని ధ్వంసం చేయడం శోచనీయమని అన్నారు. గతంలో అనేక సార్లు ప్రభుత్వం భూ వేలాలను ప్రత్యక్షంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఏ కారణం చేత ఈరోజు యూనివర్సిటీ



భూములను వేలం వేయడం జరుగుతుందని ప్రశ్నించారు. నేనొక రియాల్టర్ ని రియల్ ఎస్టేట్ ని వృద్ధి చేస్తా అని చెప్పిన రేవంత్ రెడ్డి గారు ఇదేనా ప్రభుత్వ భూములను వేలం వేయడమేనా మరి రియల్ ఎస్టేట్..?వెంటనే రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం భూ వేలాన్ని ఆపివేయాలని,లేనిచో విద్యార్థులు ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదు అసెంబ్లీ సాక్షిగా శ్రీధర్ బాబు గారు ఒక్క ఇంచ్ కూడా అమ్మమని చెప్పిన వెంటనేరేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం వెనక సాంకేతమేమిటివెంటనే భూవేలాన్ని ఆపివేయకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి అనేకనిరసన ఉద్యమాలతో ప్రభుత్వం మెడలు వంచి భూమిని కాపాడుకున్న బాధ్యత భారతీయ జనతా పార్టీ తీసుకుంటుందని అన్నారు. వారితో పాటు భాను,నవీన్,శ్రీను,శ్రీకాంత్ ను అరెస్ట్ చేసారు.

# తెలంగాణలో పలు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్ ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
:తెలంగాణలో పలు జిల్లాలో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది ఇదిలావుంటే మధ్యాహ్నం భారీ వర్షంతో తడిసి ముద్దయిన నగరంలో
సాయంత్రం 5.30 గంటలకు వర్షంమళ్లీ మొదలైంది. రెండు గంటల సమయంలో అరగంట పాటు పడి విధ్వంసం సృష్టించింది. అకాల వర్షాలు జనాన్ని అతలాకుతలం చేసింది. కొద్దిసేపు ఆగిన వర్షం మళ్లీ మొదలైంది. అప్పటికే హైదరాబాద్ రహదారులన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అనేక చోట్ల ట్రాఫిక్ స్థంభించిపోయింది. అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే హైదరాబాద్ లోని అనేక ప్రాంతాల్లో వర్షం కురిసింది. అరగంట నుంచి కుండ పోత వర్షం పడి.. ఖైరతాబాద్ వద్ద ఓ భారీ వృక్షం కూలింది. ఛాదర్‌ఘాట్ వద్ద ట్రాఫిక్ నరకాన్ని చూపిస్తుంది. నగర వ్యాప్తంగా లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అనేక చోట్ల డ్రైనేజీ నీరు




ఉప్పొంగి రహదారులపై పొంగి పొరలుతూ దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు. మ్యాన్‌హోల్స్ మూతలను ఎవరూ తొందరపడి తెరవద్దంటూ అధికారులు ఆదేశించారు. పోలీసులు కూడా రోడ్లపైనే ఉండి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నారు. రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్, మాదాపూర్, కొండాపూర్, కూకట్‌పల్లి, సరూర్ నగర్, దిల్‌సుఖ్ నగర్, ఎల్‌బి నగర్.,. ఇతర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరిక జారీ చేశారు.

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు 1,51,000/- రూపాయల విరాళం..

**స్థానిక మాజీ ఎమ్మెల్యే టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు కు విరాళాన్ని అందించిన గిరిమోని భరత్ అతని మిత్ర బృందం..**



ప్రజవినికిడి,(షాద్ నగర్):అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, భరత జాతికి ఆదర్శ పురుషుడు,ఇక్ష్వాకు వంశ కుల భూషణుడు,దశరథ నందనుడు శ్రీరాముడు,అంతటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన శ్రీ రాముని శ్రీరామనవమి ఉత్సవాలు ప్రతి సంవత్సరం భారతదేశ మొత్తం జరుపుకోవడం, శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా హిందూ ధార్మిక సంఘాలు,భారతదేశ ప్రజలందరూ భక్తి పారవశ్యంతో శ్రీరాముని ఆలయాలను సందర్శించి భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అలాంటి శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని, శ్రీరామనవమి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో మన షాద్ నగర్ పట్టణంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరగాలని పట్టణానికి చెందిన గిరి మోని భరత్,కుందన్,కొట్టె ప్రవీణ్,ఇస్నాతి జలందర్,శ్రీ శైలం గౌడ్ గౌడ్ లడ్డు లు 1,51,0000/- విరాళాన్ని స్థానిక మాజీ ఏమ్మల్యే పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సిములు కు అందచేసినారు. ఈ కార్యక్రమం లో భాగంగా మాజీ మున్సిపల్ కో అప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, భూపాల్,సాయి ఈశ్వర్ రెడ్డి,మహేష్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# పరిస్థితిని వీక్షిస్తున్న చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి..





ప్రజావినికిడి,(చైతన్యపురి): డివిజన్ ఫణిగిరి మూసినది మధ్యన వున్నశివాలయం మరమత్తు నిమిత్తం ఇద్దరు వ్యక్తులు వీరయ్య,నాగేందర్ నది లో భారీ వర్షం కారణంగా వరదకు అక్కడే చిక్కుకున్నారని చైతన్యపురి బి ఆర్ ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డికి కాలనీవాసులు తెలపడంతో సంఘటన స్థలానికి చేరుకొని, అక్కడే ముందుగానే చేరుకుని పరిస్థితి పరిశీలిస్తున్న డివిజన్ కార్పొరేటర్ నరసింహ గుప్తా తో కలిసి ఆ ఇద్దరు వ్యక్తులు బయటికి వచ్చేందుకు జి ఎచ్ ఎం సి డి ఆర్ ఎఫ్,పోలీస్,ఫైర్ సిబ్బంది సహకారంతో వాళ్ళను బయటకు తెపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహ స్వామి గుడి చైర్మన్ కృష్ణారెడ్డి, కాలనీ అధ్యక్షులు అజయ్,శ్రీనన్న, నవీన్,డేవిడ్, రాహుల్,బంటీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జల్ జంగల్ జమీన్ ఉద్యమస్ఫూర్తితో విద్యార్థులకు అండగా తెలంగాణ బీజేవైఎం...

**బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి..ప్యాట అశోక్...**




**ప్రజావినికిడి, హైదరాబాద్** తెలంగాణా బీజేవైఎం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో కాగడాల ప్రదర్శన కార్యక్రమం... హెచ్ సి యు మూగజీవుల6 అరణ్య రోదనకు మద్దతుగా విద్యార్థులపై జరిగిన లాఠీ చార్జీ కి వ్యతిరేకంగా తెలంగాణా బీజేవైఎం అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో గురువారం రోజు ట్యాంక్ బండ్అంబెడ్కర్ విగ్రహం నుండి కొమురం భీంవిగ్రహం వరకు లిజల్ జంగల్ జమీన్ ఉద్యమ స్ఫూర్తితో సంతకాల సేకరణ కాగడాల ప్రదర్శన! కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా నాయకులు మల్లేష్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు వివేక్ ప్రధాన కార్యదర్శి అభిలాష్,రాము, శ్రీకాంత్ యూ బిజెవైఎం రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్యాట అశోక్ మాట్లాడుతూ,ఎంతో మంది విద్యార్థులు,యువత ఆత్మ బలిదాణమై తెచ్చుకున్న తెలంగాణలో దొరల పాలన కొనసాగుతుందని అన్నారు. గతంలో పదేళ్ళు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందని మండిపడ్డారు. తెలంగాణను అభివృద్ధి చేస్తామంటూ మాయమాటలతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత,విద్యార్థులను ప్రజలను రైతులను మోసం చేసారని అన్నారు. నిరుద్యోగ యువతకు,విద్యార్థులకు అండగా ఎప్పుడూ బీజేవైఎం ఉంటుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ విద్యార్థులు,జంతు ప్రేమికులు,పర్యావరణ ప్రేమికులు,సామాజిక ఉద్యమకారులు, సామాజిక తత్వవేత్తలు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# తిరుపతి-పళని బస్ సర్వీస్ ప్రారంభం

## పుణ్యక్షేత్రాల సందర్శనకు మంచి అవకాశం - మంగళగిరిలో ప్రారంభించిన డిప్యూటీ సిఎం



**అమరావతి,ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
తిరుపతి - పళని బస్సు సర్వీసును డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేశారు. భక్తుల అవసరాలను అర్థం చేసుకున్నాను.. అందుకే తిరుపతి-పళని బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నాం అన్నారు.. మంగళగిరి జనసేన కార్యాలయంలో తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.
ముఖ్య అతిథిగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ హాజరుకాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వేద ఆశీర్వచనం చేశారు వేద పండితులు.. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మురుగన్ ఆలయాల సందర్శనలో భాగంగా పళని ఆలయానికి వెళ్లినప్పుడు కొందరు భక్తులు తిరుపతి బస్సు కావాలని విజ్ఞప్తి చేశారు.. భక్తుల విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగానే ఆమోదించారు.. తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభించటం ఆనందకరంగా ఉందన్నారు.. మురుగన్ భక్తుల కోరిక బలీయంగా ఉంది కాబట్టే అనుకున్న అర గంటలోనే శాంక్షన్ వచ్చింది.. ఇది భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.. ఎంతో కాలంగా పళని వాసులు తిరుపతి బస్సు సర్వీస్ కోసం ఎదురు చూశారు.. ఫిబ్రవరిలో నేను వెళ్లిన సమయంలో భక్తుల అవసరాలను అర్థం చేసుకుని బస్సు ఏర్పాటు- చేశాం అన్నారు.. కొత్త సర్వీస్ తో ప్రయాణ సమయం తగ్గుతుంది.. ఈ బస్సుతో సమీప ఆలయాలు కూడా సందర్శించవచ్చు.. ఈ బస్సు వల్ల రెండు ప్రాంతాల భక్తులకు ఉపయోగకరంగా ఉంటు-ంది.. బస్సు సర్వీస్ కు తోడ్పడిన సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్..ధన్యవాదాలు తెలిపారు

# బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

### అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది

### డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్

**హైదరాబాద్,,ఏప్రిల్ 3ప్రజావినికిడి:**



తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటు-న్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీ-ఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# పీపీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం శుభవార్త

### ఇక ఉచితంగా నామినీ చేర్పులు,మార్పులు

**న్యూఢిల్లీ,, ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీపీఎఫ్ ఖాతాలో నామినీ పేరును అప్ డేట్ చేయడానికి లేదా జోడించడానికి ఇకపై ఎటువంటి ఫీజు ఉండదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పీపీఎఫ్ లో నామినీ మార్చుకునేందుకు ఇకపై ఛార్జీలుండవు అని దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. ఖాతాలలో నామినీ వివరాలను సవరించడం కోసం ఆర్థిక సంస్థలు ఛార్జీలు విధిస్తున్నాయని ఇటీవల తమ దృష్టికి వచ్చిందని ఆర్థిక మంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ పొదుపు ప్రమోషన్ జనరల్ రూల్స్, 2018లో ఏప్రిల్ 2, 2025 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అవసరమైన మార్పులు చేయబడ్డాయి, ఖాతాలకు నామినీల మార్పుపై ఛార్జీని తొలగించడం జరిగింది. గెజిట్ నోటిఫికేషన్ ద్వారా.. చిన్న పొదుపు పథకాలకు నామినేషన్ రద్దు లేదా మార్పు కోసం రూ. 50 రుసుము రద్దు చేయబడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంటు-లో ఆమోదించబడిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 నిబంధనల ప్రకారం, ఇప్పుడు బ్యాంకు ఖాతాదారుల డబ్బు, లాకర్ల చెల్లింపు కోసం నలుగురు వ్యక్తులను నామినీలుగా చేర్చుకోవడానికి అనుమతిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు.


# జగన్‌పై అడ్డగోలు విమర్శలను సహించేది లేదు

### స్థాయిని మరచి మాట్లాడుతున్న లోకేశ్ ఘాటుగా హెచ్చరించిన మాజీమంత్రి అంబటి



**అమరావతి, ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
నారా లోకేష్ అవకాశం వచ్చినప్పుడల్లా స్థాయిని మించి మాట్లాడుతు న్నారని మంత్రి నారా లోకేష్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. వైఎస్ జగన్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.. కళ్లు నెత్తి మీదకి ఎక్కి... వాపును బలుపు అనుకుని ఒళ్లు బలిసి లోకేష్ మాట్లాడుతున్నాడు.. లోకేష్ నీ స్థాయి ఏంటో తెలుసుకో.. 2019లో పార్టీ ఓడిపోవడానికి మీరు కూడా ఒక కారణం అని గుర్తుంచుకోండి.. తెలుగుదేశం పార్టీకి 23 సీట్లు వస్తే మీరు ఓడిపోయారు.. కూటమికి 164 సీట్లు వస్తే మీరు గెలిచారు అని వ్యాఖ్యానించారు.. అబద్ధాలు ఆడటంలో లోకేష్.. చంద్రబాబును మించిపోయాడు అని ఎద్దేవా చేశారు.. జగన్ తెచ్చిన కంపెనీలను లోకేష్ ఆయనే తెచ్చానని చెప్పుకుంటున్నాడు.. జగన్ తెచ్చిన కంపెనీలకు లోకేష్ శంకుస్థాపన చేస్తున్నాడు.. దావోస్ వెళ్లి చంద్రబాబు, లోకేష్ ఏం కంపెనీలు తెచ్చారు? అని ప్రశ్నించారు. చంద్రబాబు 52 రోజులు పాటు జైలుకి వెళ్లిన ప్రిజనరి అని లోకేష్ గుర్తుపెట్టుకోవాలని అంబటి సెటైర్లు వేశారు.. మీ సహచర మంత్రివర్గ సభ్యులు.. నీ గురించి ఏం చెప్పుకుంటున్నారో ముందు తెలుసుకోవాలన్న ఆయన.. జగన్ కి జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చామని లోకేష్ చెప్తున్నాడు.. జగన్ మిర్చి యార్డుకు వచ్చినప్పుడు పోలీసులు సెక్యూరిటీని కల్పించలేదు.. జగన్ ప్రజల్లోకి వస్తే మీ సెక్యూరిటీ ఆపలేదు అది గుర్తుపెట్టుకోండి అని హెచ్చరించారు.. మద్దతు ధరతో మిర్చి ఒక బస్తా ప్రభుత్వం కొనుగోలు చేస్తే నేను మీకు నమస్కారం చేస్తాను అన్నారు.. ఇక, మద్యపాన ప్రియులంతా చంద్రబాబుని తిట్టుకుంటున్నారు.. చంద్రబాబు అందించే 99 రూపాయల మద్యం తాగగానే అరగంటలో దిగిపోతుందట అని కామెంట్ చేశారు. మరోవైపు.. వక్ఫ్ బోర్డ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమైనది అందుకే మేం వ్యతిరేకించామని అంబటి రాంబాబు స్పష్టం చేశారు..

# మేడ్చల్ కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు



**మేడ్చల్ ఏప్రిల్ 3ప్రజావినికిడి:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలోని కలెక్టరేట్‌లో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తి నుంచి మెయిల్ అందింది. అధికారులు ఈ విశయాన్ని కలెక్టర్ గౌతమ్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ ఆదేశాలతో అప్రమత్తమైన అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలిసి కలెక్టరేట్ ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. కలెక్టరేట్‌కు చేరుకున్న పోలీసులు డాగ్ స్క్వాడ్ బృందాలతో కార్యాలయాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వస్తువులు కనిపించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. బాంబు బెదిరింపు తప్పుడు సమాచారమేనని పోలీసు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ విషయంపై విచారణ చేపట్టాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు.

# జలహారతి కార్పొరేషన్

**డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటు**

**అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు అనుమతి**

**ప్రీమియం హోటళ్ల బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు**

**మీడియా నూతన అక్రిడేషన్ల నిబంధనలకు ఆమోదం**

**ఎపి కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ**



**అమరావతి ఏప్రిల్ 3ప్రజావినికిడి:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. విద్యుత్ శాఖలో రూ.710 కోట్ల రుణం కోసం హడ్కోకి ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. సాగర్ ఎడమ కాలువ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో త్రీస్టార్ సహా ఇతర ప్రీమియం హోటళ్ల అభివృద్ధికి బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల్లో వివిధ జీవోల రేటిఫికేషన్‌కు కూడా ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.మీడియా అక్రిడేషన్ల నూతన నిబంధనలకు ఆమోదం తెలిపింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా వెంపాడులో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సుమారు రూ.45 కోట్ల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపింది. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును జలహారతి కార్పొరేషన్ పేరిట ప్రత్యేక వాహక ప్రాజెక్టుగా పరిగణిస్తూ ఎపి కేబినెట్ ఆమోదం తెలిపింది.
ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్‌ను (ఏపీడీసీ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటె-డ్ (ఏపీఎస్ఎఫ్ఎల్) నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు- చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది. యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్‌కు ఆమోదం తెలిపింది. జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు- చేసేందుకు ఆమోదం. జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పనకు ఆమోదం ఇచ్చింది. ఈ సమావేశంలో డిప్యూటీ- సిఎం పవన్ కళ్యాణ్, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వివిధశాఖల మంత్రులు, ప్రభుత్వ ముఖ్య అధికారులు పాల్గొన్నారు.
రాజకీయ లబ్ది కోసం బట్టకాల్చి మీద వేసే చర్యలకు వైకాపా దిగుతోందని, ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులను సిఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే పల్లె నిద్రతో ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఇకపోతే పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని మంత్రులకు సీఎం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు.ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు- తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి-ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్ 2047పైన మంత్రులతో చర్చించారు. శాఖలకు స్వయంప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలి, ఆప్కాస్ పైన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు- చేసే యోచనపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు- తెలుస్తోంది. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకురావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# పెళ్లి విషయంలో ప్రదీప్ క్లారిటీ



బుల్లితెర యాంకర్ గా బాగా పాపులర్ అయిన ప్రదీప్ మాచిరాజు ఇప్పటికీ బ్యాచిలర్ గానే కంటిన్యూ అవుతున్నాడు. అయితే గత కొంత కాలంగా ప్రదీప్ పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ప్రదీప్ ఓ రాజకీయ నాయకురాలితో ప్రేమలో ఉన్నాడని, ఆమెనే పెళ్లి చేసుకోబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ప్రదీప్ ను అడగ్గా సమాధానం చెప్పాడు. టైమ్ వచ్చినప్పుడు పెళ్లి చేసుకుంటానని చెప్తున్న ప్రదీప్, తాను ప్రస్తుతానికైతే పెళ్లి గురించి ఎలాంటి ప్లాన్స్ చేసుకోలేదని, ఇప్పుడైతే తన టార్గెట్, ఫోకస్ మొత్తం కెరీర్ పైనే ఉందని, ముందు కెరీర్ లో సెటిల్ అయి ఆ తర్వాత లైఫ్ లో సెటిల్ అవాలనుకున్నట్టు చెప్పాడు. తాను ఫిక్స్ చేసుకున్న టార్గెట్ కు చేరుకోవడానికి కొంత లేటయిందని, అందుకే తన లైఫ్ లో మిగిలిన విషయాలను కూడా లేటవుతూ వస్తున్నాయని ప్రదీప్ చెప్పుకొచ్చాడు. సరైన టైమ్ వచ్చినప్పుడు అన్నీ సరిగ్గానే జరుగుతాయంటున్న ప్రదీప్, పొలిటీషియన్ తో పెళ్లి గురించి మాట్లాడుతూ తాను కూడా ఆ వార్తలు విన్నానని, అప్పట్లో రియల్ ఎస్టేట్ ఫ్యామిలీకి చెందిన అమ్మాయితో తన పెళ్లి అన్నారని, ఇప్పుడు రాజకీయ నాయకురాలితో అంటున్నారని, తర్వాత ఏదొక క్రికెటర్ తో పెళ్లి అంటారేమో అని, అవన్నీ కేవలం రూమర్లేనని అన్నాడు. ఆర్జేగా కెరీర్ ను మొదలుపెట్టిన ప్రదీప్ తర్వాత యాంకర్ గా ఆ తర్వాత నటుడిగా పలు సినిమాలు చేశాడు. తర్వాత 30 రోజుల్లో ప్రేమించడం ఎలా అనే సినిమాతో హీరోగా మారి ఇప్పుడు తన రెండో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యాడు. ప్రదీప్ హీరోగా నటించిన రెండో సినిమా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ఏప్రిల్ 11న రిలీజ్ కానుందిఈ సినిమాతో నితిన్, భరత్ డైరెక్టర్లుగా టాలీవుడ్ కు పరిచయమవుతున్నారు. ఈ సినిమాలో దీపికా పిల్లి హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా సక్సెస్ విషయంలో ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్న ప్రదీప్ ప్రస్తుతం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ప్రమోషన్స్ లో బిజీగా ఉంటూ అడిగిన ప్రతీ ఒక్కరికీ ఇంటర్వ్యూలిస్తూ సినిమా గురించి, తన కెరీర్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను చెప్తూ వార్తల్లో నిలుస్తున్నాడు.

# సిద్ధూ జొన్నలగడ్డ 'జాక్' ట్రైలర్



సిద్ధూ జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య జంటగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'జాక్'. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్ లైన్. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎస్వీసీసీ బ్యానర్ పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే టీజర్, రెండు పాటలు విడుదలయ్యాయి. తాజాగా మేకర్స్ ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. సిద్ధూ మార్కు కామెడీ టైమింగ్ ని వాడుకుంటూనే యాక్షన్, ఫన్ రెండింటిని దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ బ్యాలన్స్ చేసిన తీరు ఆసక్తి గొలిపేలా ఉంది. తన మిషన్ పేరు బటర్‌ఫ్లై అంటూ సిద్ధూ సందడి చేశారు. ట్రైలర్ చివర్లో రొమాన్స్ గురించి సిద్ధూ చెప్పే డైలాగులు, నాన్నగా నటించిన నరేశ్ తో పండించిన హాస్యం యూత్ ని టార్గెట్ చేసుకున్నాయి. అలాగే హీరోతో ప్రకాశ్‌రాజ్ సంభాషణలు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి.

# శ్రీకాళహస్తీలో పూజా హెగ్డే ప్రత్యేక పూజాలు..



జిల్లాలోని శ్రీకాళహస్తిలో ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే సందడి చేశారు. గురువారం శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని కుటుంబ సభ్యులతో కలసి పూజా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న పూజా.. అనంతరం రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. ఆ తర్వాత శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.కాగా, పూజా హెగ్డే ప్రస్తుతం తమిళ్ లో రెట్రో సినిమా చేస్తున్నారు.ఇందులో సూర్యకు జోడీగా పూజా నటిస్తోంది.ఇక, తెలుగులో మాత్రం ఆమె.. ఇప్పటివరకు ఏ చిత్రాన్ని అంగీకరించలేదు. కొన్ని చిత్రాలు ఫ్లాప్ కావడంతో ఈ అమ్మడుకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఆచి తూచి సినిమాలను ఎంపిక చేస్తోంది పూజా.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం !




## అవంతిక ఖుష్బూ

కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది.

సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది. రింగుల జుత్తు అంతే హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అవంతిక స్పీడ్ చూస్తుంటే? నటిగా తెరంగేట్రం చేయడం కోసమే ఇలా సిగ్నెల్స్ పంపించిందని తెలుస్తోంది. తల్లిదండ్రులు ఇద్దరు సినిమా రంగంలోనే కొన సాగుతున్నారు. డాడ్ డైరెక్టర్ గా..మామ్ నటిగా పని చేస్తూనే ఉన్నారు. కాబట్టి సరైన టైమ్ చూసి అవంతి కను లాంచ్ చేయడమే ఆలస్యం.

# 'ఫణి'లో నటనకు కేథరీన్‌కు నేషనల్ అవార్డ్ వస్తుంది



టాలెంటెడ్ డైరెక్టర్ డాక్టర్ వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న గ్లోబల్ మూవీ ఫణి. ఈ థ్రిల్లర్ సినిమాను ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఏయు అండ్ ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఫణి సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా లీడ్ రోల్ లో నటిస్తున్నారు. మహేశ్ శ్రీరామ్‌కీ రోల్ చేస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, ఇతర ప్రపంచ భాషల్లో ఫణి సినిమాను విడుదల చేయబోతున్నారు. హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన ఈవెంట్ లో దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు చేతుల మీదుగా ఫణి సినిమా మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె రాఘవేంద్రరావు మాట్లాడుతూ "ఆదిత్య కొత్త వాళ్లతో సినిమా చేయగలడు, స్టార్స్ తోనూ రూపొందించగలడు.వారి సోదరి మీనాక్షి నిర్మాణంలో ఫణి సినిమా చేస్తున్నాడు. కేథరీన్ అంటే సరైనోడులో ఎమ్మెల్యే గుర్తొస్తుంది. ఈ సినిమాలో ఎలాంటి రోల్ లో కనిపిస్తుందనే ఆసక్తి కలుగుతోంది. ఫణి సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నా"అని అన్నారు. ప్రొడ్యూసర్, మ్యూజిక్ డైరెక్టర్ డా.మీనాక్షి అనిపిండి మాట్లాడుతూ "మా ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్‌లో ఫస్ట్ మూవీగా ఫణి సినిమాను నిర్మించాం. మొదట్లో చిన్న చిత్రంగా మొదలుపెట్టినా ఆ తర్వాత గ్లోబల్ మూవీగా తయారైంది. ఫణి సినిమాలో కేథరీన్ నటనకు నేషనల్ అవార్డ్ వస్తుంది. ఈ చిత్రంలో కేథరీన్‌తో పాటు పాము క్యారెక్టర్ కీలకంగా ఉంటుంది"అని తెలిపారు. హీరోయిన్ కేథరీన్ ట్రెసా మాట్లాడుతూ %-% "ఫణి సినిమా కోసం ఆదిత్య నన్ను సంప్రదించినప్పుడు పాములంటే నాకు భయం, పాముతో నేను చేయాల్సిన సీన్స్ అన్నీ సీజీలో చేయాలని కోరాను.ఆయన సరే అన్నారు. అయితే షూటింగ్ చివరలో పాము కాంబినేషన్‌లో నాతో సీన్స్ చేయించారు. ఒకసారి సీన్ పూర్తయ్యేసరికి పాము నా ముఖానికి దగ్గరగా ఉంది. నా ఫీలింగ్ ఎలా ఉంటుందో ఊహించుకోండి. ఇలాంటి తరహా సినిమా నేను ఇప్పటిదాకా చేయలేదు"అని తెలియజేశారు. డైరెక్టర్ డా.వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ "ఫణి సినిమాను కేథరీన్ ఒప్పుకోవడంతో మరో స్థాయికి వెళ్లింది. అలా చివరకు గ్లోబల్ మూవీగా మారింది. కేథరీన్ మా సినిమాను ఒప్పుకున్నప్పటి నుంచి ఇప్పటిదాకా ఎంతో అంకితభావంతో పనిచేస్తోంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హీరో మహేశ్ శ్రీరామ్, శాస్త్రి అనిపిండి, పద్మనాభరెడ్డి, కాశీ విశ్వనాథ్, పద్మ పాల్గొన్నారు.

# 60వ సినిమాతో దిల్ రాజు ప్రయోగం



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 60వ సినిమాను అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రానికి దిల్ రాజు, శిరీష్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటివరకు ఈ సంస్థ ఎన్నో గుర్తుండిపోయే సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ఇప్పుడు అదే స్థాయిలో కొత్త కథనంతో మరో ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో యువ నటుడు ఆశిష్ హీరోగా మరో డిఫరెంట్ పాత్రలో కనిపించబోతున్నాడు.ఇప్పటికే పలు చిత్రాలతో తనకు ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆశిష్‌కి ఇది మరింత ప్రత్యేకతను తెచ్చిపెట్టే అవకాశం. ఈ సినిమాలో అతను పూర్తిగా బోల్డ్, విలేజ్ బ్యాక్ డ్రాప్ పాత్రలో కనిపించనున్నాడు. హైదరాబాద్ నగరంలో ఉన్న ఓ చిన్న తెలంగాణ సంగీత బృందం ఆధారంగా ఈ కథ సాగనుందట. కథలో విలేజ్ నేటివిటి, ఎమోషనల్ థీమ్ ప్రధానంగా ఉంటాయని సమాచారం.ఈ సినిమా ద్వారా దర్శకుడిగా ఆదిత్య రావు గంగాసాని పరిచయం అవుతున్నాడు. ఈ చిత్రం కోసం కొత్త నటులకు అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో సినిమాకు సంబంధించిన బృందం భారీగా కళాకారుల ఎంపిక ప్రకటనను విడుదల చేసింది. ముఖ్యంగా హైదరాబాద్ యాసలో మాట్లాడగలవారిని కోరుతున్నారు. నూతన కళాకారులు వీడియోలు పంపించాలని, మొబైల్ వీడియోలు, స్వీయ చిత్రం ఆధారంగా ఎంపిక చేసేది కాదని స్పష్టంగా తెలిపారు. ఇది నటనకు ప్రాముఖ్యత ఇచ్చే మంచి ఆరంభంగా భావించవచ్చు.దర్శకుడు ఆదిత్య రావు ఇప్పటివరకు కొన్ని చిన్నపాటి కథలకు రచయితగా పని చేశాడు. ఇప్పుడు ఓ పెద్ద నిర్మాణ సంస్థ ద్వారా తన దర్శకత్వ పయనాన్ని ప్రారంభించనున్నాడు. కొత్త దర్శకులకు అవకాశమిచ్చే విషయంలో దిల్ రాజు ముందుండటం ఇప్పటివరకు మనం చూశాం. అదే విధంగా ఈ సినిమాలో కూడా నూతన ఆర్టిస్టులతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.తెలంగాణ సంగీత బృందం నేపథ్యంగా ఉండే ఈ కథలో యువత జీవితం, వారి కలలు హైలెట్ కానున్నాయట. భావోద్వేగంతో పాటు, నిజ జీవితంలోని సంఘటనలకు సమాంతరంగా సాగే విధంగా ఈ చిత్రం రూపొందనుందట. ఉత్కంఠను కలిగించే విధంగా కథని తీర్చిదిద్దేందుకు చిత్రబృందం శ్రమిస్తోందని తెలుస్తోంది. మొత్తంగా ఈ చిత్రం యువతకు సరికొత్త అనుభూతిని అందించేలా ఉంటుందని భావిస్తున్నారు. ఆశిష్‌కి ఇది ఓ బిగ్ బ్రేక్ కావచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక త్వరలోనే మరిన్ని అప్డేట్స్ అంధించనున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613